



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 2 జులై 2025 పేజీలు 8


ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో...

# డాక్టర్ల పాత్ర అద్వితీయం

- ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేసే వైద్యులు ప్రజల మన్ననలు పొందుతారు
- చిత్తశుద్ధితో, సేవాభావంతో పనిచేసే డాక్టర్లకు అభినంధనలు
- బాధ్యతారాహిత్యంగా నడుచుకునేవారిని ఉపేక్షించం
- వైద్యులపై దాడులు, జులుం సరికాదు
- వైద్య శాఖలో గతానికి భిన్నంగా పారదర్శకంగా బదిలీలు
- డాక్టర్స్ డే సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు సత్కారం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో డా.యన్.టి.ఆర్.వైద్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, ఈ దిశగా నిరంతరం ప్రజా సేవ పట్ల చిత్త శుద్ధి, అంకితభావంతో పనిచేసే వైద్యులకు 2

భద్రతా ప్రమాణాల్లో ..

# రాజీపడే ప్రసక్తే లేదు..




- ప్రతి పరిశ్రమలోనూ మాక్‌డ్రిల్స్ తప్పనిసరిగా నిర్వహించండి
- నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాల్సిందే
- ప్రమాదాలు జరక్కుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు
- పకడ్బందీగా ఆఫ్ సైట్ అత్యవసర ప్రణాళిక రూపకల్పన
- డీసీజీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

మిగతా 2లో...

**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రతి ప్రాణం అత్యంత విలువైనదని.. ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యమివ్వాల్సిందేనని, పరిశ్రమల భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదని, నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ (డీసీజీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార

## ఎన్‌టీఆర్ భరోసాతో సామాజిక భద్రత



8లో

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ క్రింద గుర్తించిన గ్రామాల్లో

## మౌలిక సదుపాయాలు కల్పించండి

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



వివరాలు 4లో

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో డాక్టర్ల పాత్ర అద్వితీయం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి అభినందనలు తెలిపారు. ఎంతో ప్రయాస పడి ఉన్నత వైద్య విద్యను అభ్యసించి వ్యక్తి గత, కుటుంబపరమైన పలు ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచటానికి కృషి చేసే వైద్యుల పట్ల ప్రజలు, నాయకుల ధోరణిలో మార్పు రావాలని అన్నారు. ఆఖరి క్షణం వరకు రోగుల ప్రాణాలు కాపాడేందుకు శ్రమించే వైద్యులపై దాడులు, జులుం చేయటం ప్రజా స్వామ్యంలో సరికాదన్నారు. అకారణంగా అనుమానిస్తూ డాక్టర్ల పట్ల దురుసుగా వ్యవహరించవద్దన్నారు. చికిత్సలో వైద్యులు నిర్లక్ష్యం చేసినట్లు భావిస్తే వాటిని ప్రభుత్వం, అయా యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్ళటం మంచిదన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టిన వైద్యుల్లో అధిక భాగం రోగుల పట్ల సానుభూతి, అంకిత భావంతో పనిచేస్తారంటూ...దీనికి భిన్నంగా క్రమ శిక్షణా రాహిత్యం, బాధ్యతా రాహిత్యంతో పనిచేసే వైద్యులుకు తమ వైఖరి మార్చుకోవాలంటూ మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని కూటమి ప్రభుత్వం సహించదని, అట్టివారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పనితీరు పట్ల నిఘా పెంచామని, తప్పు చేసేవారిపై చర్యలు ఉంటాయన్నారు.

**గాడిన పడ్డ ప్రజారోగ్యం ..** గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర్వాకాలు, నిర్లక్ష్యంతో ప్రజారోగ్య రంగం గాడి తప్పిందని, అస్తవ్యస్తమైన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలన లో తిరిగి పట్టాలెక్కించిదన్నారు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మా ణం, మౌలిక వసతుల కల్పన విషయాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మంత్రి వివరాల తో సహా వెల్లడించారు. ఆ ఐదేళ్ళ కాలంలో ప్రజారోగ్య రంగంలో జవా బుదారీ తనం లేకపోవడం, క్రమ శిక్షణారాహిత్యం, అవినీతి, రాజకీయ జోక్యం వలన వైద్య వ్యవస్థ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్ది మార్పు తేగలిగిందన్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు ఎంతో పెరిగా యన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవసరమైన మేరకు ప్రజారోగ్యాన్ని ప్రక్షాళించటంలో చేయవల్సినది చాలా ఉందని, ఆ మేరకు చర్యలు చేపట్టడానకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వేదకాలంలోనే మన మహిళలు ఎంతో ముందున్నారని పురాణాల్లో మహిళలకు గుర్తింపు ఉందని అందుకే చదువు విషయంలో సరస్వతిని, ఐశ్వర్యం విషయంలో లక్ష్మీ దేవి పూజ లు అందుకోవడం దీనికి నిదర్శనం అన్నా రు. కరోనా సమయంలో అందరూ ఇంటికే పరిమితం అయితే డాక్టర్లు తమ ప్రాణాలను సైతం లెక్కజేయకుండా ఆసుపత్రుల్లో సేవలు అందించారని, ఎం తో మంది తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారన్నారు. సమాజానికి డాక్టర్స్ అవసరం ఎంతైనా ఉందని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వారి పాత్ర నిర్మాణాత్మకమైనదన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో పాటు సరిగా తమ విధులను కూడా నిర్వర్తించని పరిస్థితులు నెలకొన్నాయ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో సమీక్షలు చేసి వాటిని సరిదిద్దామన్నారు. 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు రూపొందించిందన్నారు. ప్రసవ సమయంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, ఆరోగ్య భద్రత విషయాల్లో రాష్ట్రంలో పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. రాష్ట్ర ప్రజల సగటు ఆయుష్షును ప్రస్తుతం ఉన్న 71 సంవత్సరాల నుంచి 85 కు పెంచాల్సి ఉంటుందన్నారు. ప్రసూతి మరణాలను 45 శాతం నుండి 5 శాతం కు, శిశు మరణాలను 24 శాతం నుండి 2 శాతం కు తగ్గించాలని, గర్భస్థ మహిళల్లో బలహీనులుగా ఉన్నవారిని 34 % నుంచి 4 % తగ్గించే లక్ష్యాలను రూపొందించామన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య రోగ్య శాఖ పరిధిలో పారదర్శకంగా, వివాదరహితంగా జరిగిన బదిలీలు కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో తెచ్చిన మార్పుకు సంకేతమన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన బదిలీలపై పలు అవినీతి, అక్రమాలు, రాజకీయ జోక్యంపై పలు ఆరోపణలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం స్పష్టమైన నియమ నిబంధనలతో వాటికి అడ్డుకట్ట వేసిందన్నారు.

**విశిష్ట సేవలందించిన 10 మంది వైద్యులకు సత్కారం..** జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల్లో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన పది మంది వైద్యులను మంత్రి సత్య కుమార్ యాదవ్ ఘనంగా సత్కరించారు. వీరిలో పద్మ శ్రీ పురస్కార గ్రహీత ప్రఖ్యాత న్యూరాలజిస్ట్, కర్నూలులో జన్మించిన డా.పద్మ శ్రీ వాత్సవ, ప్రస్తుత డి.యమ్.ఈ, ప్రఖ్యాత శస్త్ర చికిత్స నిపుణులు డా.నరసింహం ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి మాట్లాడుతూ సమాజానికి వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు ఎప్పుడూ ముందుంటారన్నారు. కరోనా విపత్తు సమయంలో కూడా వారు తమ బాధ్యతలను నెరవేర్చారన్నారు. డా. ఎన్ టి ఆర్ వైద్య విజ్ఞాన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ మొదటిసారి జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇది డాక్టర్లను గౌరవించుకోవడమేనని దీనిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. డా. బి.సి. రాయ్ జన్మదినోత్సవాన్ని డాక్టర్స్ దినోత్సవంగా జులై 1 న జరుపుకుంటున్నామన్నారు. డా. ఎన్ టి ఆర్ వైద్య విజ్ఞాన యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు చెందిన పది మంది ఉత్తమ డాక్టర్లను ఎంపిక చేసి సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సత్కారం రాబోయే యంగ్ జనరేషన్ కు స్ఫూర్తి దాయకంగా ఉంటుందన్నారు. పద్మశ్రీ డా. ఎమ్. వి. పద్మశ్రీవాత్సవ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే బ్రెయిన్ ఎటాక్స్ కు వైద్య సేవలు పెంచాల్సి ఉందన్నారు. నగరాల్లో ఉన్న పెద్ద ఆసుపత్రుల్లో బ్రెయిన్ ఎటాక్స్ కు వైద్య సేవలు లభిస్తున్నాయన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లోని చిట్టచివరి మైలు వరకూ కూడా వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు, డీఎమ్ఈ అకడమిక్ డాక్టర్ జి. రఘునంధనరావు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదు..

(మొదటిపేజీ తరువాయి)

సంస్థల మార్గదర్శకాలకు అనుగుణంగా ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని.. ముఖ్యంగా కర్మాగారాలు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి, వైద్య ఆరోగ్యం తదితర శాఖలను సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని తొమ్మిది మేజర్ యాక్సిడెంట్ హజార్డ్ ఫ్యాక్టరీలు గ్యాస్ లీకేజ్, అగ్ని ప్రమాదాలు వంటివి జరక్కుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రతినెలా లెవెల్-1 మాక్‌డ్రిల్స్, ఆర్నెల్లకోసారి లెవెల్-2 మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. క్రమంతప్పకుండా తప్పనిసరిగా సేఫ్టీ ఆడిట్ నివేదికలు పంపాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి చోళమండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ సంస్థ రూపొందించిన ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ముసాయిదాపై భాగస్వామ్య పక్షాలు సలహాలు, సూచనలు చేయాలని.. వాటిని పరిగణనలోకి తీసుకొని తుది ప్రణాళికను ఖరారు చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల్లో భద్రతా చర్యలపై విద్యార్థి దశలోనే అవగాహన పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వ ఐటీఐల్లోని 240 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని.. ఇదేవిధమైన చొరవను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. ఫ్యాక్టరీల్లో చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, క్రైసిస్ గ్రూప్ సభ్యులంతా ఎప్పటికప్పుడు కర్మాగారాల్లో భద్రతా చర్యలను పరిశీలించాలని, విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం కనిపించినా, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, కొండపల్లి పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఎంఎస్.రామచంద్రరావు, డీపీవో పి.లావణ్య కుమారి, హెచ్‌పీసీపీఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, వీటీపీఎస్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

## రేపటి నుంచి హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత...



**కోడూరు మేజర్ న్యూస్:** వాతావరణ శాఖ వారి హెచ్చరికలను అనుసరించి రేపుటి నుంచి హంసలదీవి బీచ్ గేట్లు మూసివేస్తున్నట్లు ఇంచార్జ్ ఫారెస్ట్ ఆఫీసర్ మోహిని విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ మార్పుల కారణంగా సముద్రపు అలలు ఎక్కువగా ఉండుట చేత,పిడుగులు పడే అవకాశం ఉన్నందున, పాలకాయ తిప్ప వద్ద హంసలదీవి బీచ్ గేట్లు మూసి వేస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మరలా గేట్లు ఎప్పుడు తెరిచేది తెలియపరుస్తామన్నారు. కావున పర్యాటకులు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని కోరుతున్నారు..

## ఎఎఎన్ఎమ్ & వివిఆర్ఎస్ఆర్ స్కూల్లో "డాక్టర్స్ డే"



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 01 :** ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ ఎస్ ఆర్ హై స్కూల్లో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా జరి పారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ టి ప్రవీణను హైస్కూల్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ కుంజుమన్, విద్యార్థినులు దుశ్శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా డాక్టర్ టి.ప్రవీణ విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జయంతిని స్మరిస్తూ, ఆయన సేవలకు ప్రతిఫలంగా భారతదేశంలో ఈ రోజును డాక్టర్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు. పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకొని ఉన్నత ఆశయాలతో విద్యార్థులు మెలగాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లో భాగంగా విద్యార్థుల పండ్ల ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. పండ్ల లో ఉన్న పోషక విలువలను విద్యార్థులు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ వి ఏ కుంజుమన్, వైస్ ప్రిన్సిపల్ జిఎం సత్తిబాబు, డైరెక్టర్ ఎన్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నసమారాధన కార్యక్రమం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ప్రారంభించారు. చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, జనసేన నేత అడపా రాంబాబు తదితర పెద్దలు సీఐ ఈశ్వరరావుతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. తొలుత సీఐ ఈశ్వరరావు అయ్యప్పస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అతిథులను ఆలయ కమిటీ పెద్దలు సత్కరించారు.

## ఎమ్మార్పీఎస్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 01:** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజుతో పాటు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదీన ప్రతి మాదిగ పల్లెలో ఎంఆర్పీఎస్ జెండాలు ఎగురవేసి విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ గుడ్లవల్లేరు మండల నాయకుడు బుల్లా త్యాగరాజు మాదిగ కోరారు. బుల్లా త్యాగరాజు మాదిగ(బుల్లా కింగ్), బృందం గత రెడు రోజులుగా మండలంలోని గ్రామాల్లో మాదిగ పల్లెల్లో పర్యటించి బాబూ జగ జ్జీవనరామ్ విగ్రహాలకు నివాళు లర్పించి, మాదిగ సోదరులతో ముచ్చటించగా సంఘీబావం ప్రకటించారు.

## సమాజ శ్రేయస్సు లో వైద్యుల పాత్ర కీలకం



**చల్లపల్లి మేజర్ న్యూస్:** ఆరోగ్యకరమైన జీవన విధానాలను కాపాడడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పురిటిగడ్డ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ (వైద్య అధికారి)డాక్టర్ కె.విజయరావు ను సురేష్ బాబు కలసి అభినందించారు.సురేష్ బాబు మాట్లాడుతూ క్లిష్ట సమయాలలో రోగుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు వారికి మార్గనిర్దేశం చేయటంలో వైద్యులు పాత్ర అత్యంత విలువైనదని అన్నారు. రోగుల పట్ల సానుభూతి,ఓర్పు దయతో వ్యవహరిస్తూ వ్యాధులకుచికిత్స,నివారణా మార్గాలపై అవగాహన కల్పించే వైద్యులను ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలో భాగంగా భావిస్తారన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇచ్చేవారుగా ఉంటారన్నారు.గతంతో పోల్చుకుంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటూ,అన్ని రకాల మందులు,రక్త పరీక్షలు అందుబాటులోకి తెచ్చి ప్రజలకు విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా పురిటిగడ్డ ప్రాథమిక కేంద్రంలో వైద్యునిగా నిబద్ధత,నిజాయితీతో విధులు నిర్వహిస్తూ పి హెచ్ సి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు విలువైన సేవలు అందిస్తూ వారి మనన్నలు పొందుతున్న డాక్టర్ కె.విజయరావు పనితీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఎన్.కమలాకరరావు, లోకేష్,రాజేశ్వరి,ఎల్.మాధురి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు భవనాలు, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో రహదారులు భవనాలు, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశమై పెనమలూరు మండలం, పోరంకి గ్రామం వద్ద బందరు కాలువపై వంతెన నిర్మాణం గురించి సమీక్షించారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై ఆయన చర్చించారు. బందరు కాలువ కట్టపై ఇరువైపుల ఉన్న ఆక్రమణలు, భూసేకరణ, పరిహారం, నిర్మాణానికి పట్టే సమయం తదితర అంశాలపై అధికారులతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, రహదారులు భవనాలు ఎస్ఈ భాస్కరరావు, ఈఈ లోకేష్, కంకిపాడు మండలం తహసిల్దార్ గోపాలకృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2025 కోసం ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ '9వ పంట బీమా వారం'

SBI general INSURANCE
SURAKSHA AUR BHAROSA DONO

**విజయవాడ, జులై 1, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్, ఖరీఫ్ 2025 సీజన్ కోసం అమలు చేస్తున్న రాష్ట్రాల్లో తన 'పంట బీమా వారం' అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ వారం రోజుల కార్యక్రమం రైతులకు పంట బీమా ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్ బివై) కింద నమోదును ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. వాతావరణ ప్రేరిత ప్రమాదాల నుండి రైతులను రక్షించడంలో పంట బీమా యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ జులై 1 నుండి జులై 7 వరకు వారంలో సమాచారం, విద్య, కమ్యూనికేషన్ కార్యక లాపాల యొక్క విస్తృత శ్రేణిని ప్రారంభించింది. ఈ ప్రయత్నాలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరు కీలక రాష్ట్రాలలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలను కవర్ చేస్తాయి, ఇవి సాంప్ర దాయ, ఆధునిక కమ్యూనికేషన్ వ్యూహాలను కలిపి గరిష్టంగా చేరుకోవడం, ప్రభావాన్ని పెంచుతాయి. ఈ ప్రచారంలో భాగంగా, ఫసల్ బీమా పాఠశాలలు, పెద్ద ఎత్తున రైతు వర్క్‌షాప్‌లు, అవగాహన, పరస్పర చర్యను పెంపొందిం చడానికి రూపొందించబడిన వివిధ కార్యకలాపాలు వంటి ఆన్-గ్రౌండ్ ఎంగేజ్‌మెంట్‌ల శ్రేణి ఉంటుంది. అంతేకాకుండా, మహిళా రైతుల కోసం ప్రత్యేక అవుట్‌రీచ్ సెషన్‌లు నిర్వహించబడతాయి, యువత దృష్టి సారించిన వర్క్‌షాప్‌లు పాఠశాలలు, కళాశాలలలో తదుపరి తరం వ్యవసాయ నాయకు లలో అవగాహన పెంపొందించడానికి జరుగుతాయి. ఈ చొరవ గురించి మాట్లాడుతూ, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ %డ% సీఈవో నవీన్ చంద్ర ఝా మాట్లాడుతూ, "వాతావరణ మార్పుల వల్ల తలెత్తే పెరుగుతున్న అనిశ్చితి నుండి రైతులను రక్షించడంలో పీఎంఎఫ్ బివై కీలక పాత్ర పోషిస్తూనే ఉంది. ఎస్బీఐ జనరల్‌లో, మా లక్ష్యం రక్షణ కల్పించడమే కాకుండా రైతులకు సమాచారం, విశ్వాసంతో సాధికారత కల్పించడం. ఈ అంకితమైన అవగాహన ప్రచారం ద్వారా, జ్ఞాన అంతరాలను తగ్గించడం, పథకం కింద మరిన్ని నమోదు41లను పెంచడం మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. బాగా సమాచారం ఉన్న రైతు రక్షిత రైతు."పీఎంఎఫ్ బివై పథకం గురించి అవగా హన పెంచడమే కాకుండా, సమాజానికి అనుకూలమైన రీతిలో సందేశాలను అందించడానికి వీధి నాటకాలు, బైక్ ర్యాలీలు, సాంస్కృతిక ప్రదర్శనలు వంటి ఆకర్షణీయమైన అట్టడుగు కార్యకలాపాలను అమలు చేయడం కూడా ఈ ప్రచారం లక్ష్యం. ఇంకా, సంస్థాగత సహకారం కీలకమైన అంశం, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు, సాధారణ సేవా కేంద్రాలు, వ్యవసాయ-స్టేక్‌హోల్డర్లు పాల్గొనే షెడ్యూల్ చేయబడిన సమావేశాలతో బలమైన అట్టడుగు స్థాయి అమలును నిర్ధారించడం జరుగుతుంది. దాని ప్రభావాన్ని పెంచడానికి, ఈ ప్రచారం వివిధ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రాంతీయ కంటెంట్‌ను ఉపయో గించుకుంటుంది, సమాచార పోస్ట్‌ల శ్రేణి, అధికారులు, ప్రభావశీలుల నుండి వీడియో స్నిప్పెట్‌లు, ఆకర్షణీయమైన రైతు సాక్ష్యాలు, ఆకర్షణీయమైన దృశ్య కథనాలను కలుపుతుంది. సంవత్సరాలుగా నిరంతర ప్రయత్నాల ద్వారా, ఎస్బీఐ జనరల్ గ్రామీణ జీవనోపాధిని రక్షించడానికి, భారతదేశ వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటానికి తన నిబద్ధతను స్థిరంగా పునరుద్ఘాటించింది.

## ఉద్యాన పంటలతో అన్నదాతలకు అధిక రాబడి

**పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించండి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 1, మేజర్ న్యూస్ :** 2025-26లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు ప్రతి గ్రామపంచాయతీకి 20 ఎకరాలు, జిల్లా మొత్తంమీద 4 వేల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. యుద్ధప్రాతిపదికన రైతులను ప్రోత్సహించి, సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు వల్ల చిన్న రైతులు పేదరికం నుంచి బయటపడేందుకు వీలవుతుందని, అధిక ఆదాయం లభిస్తుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎ.కొండూరులో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిమ్మ తోట సాగును చేపట్టిన ఓ రైతు పొలాన్ని సందర్శించి.. స్వయంగా నిమ్మ మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎ.కొండూరుకు 375 ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. ఇప్పటికే 224 ఎకరాలను గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. మల్లె, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ వంటి తోటలను చేపట్టేలా ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.



## మహిళా సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం

**నందిగామ, జులై 1, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాల యంలో నందిగామ డివిజన్ స్థాయి మహిళా సర్పంచులకు మార్పు ద్వారా విజేతలకు-సాధికారతతో సుపరిపాలన సాధ్యం పై మహిళా సర్పంచులకు రెండో విడత మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రెండవ రోజు నందిగామ కంచి కచర్ల చందర్లపాడు పెనుగంచిప్రోలు మహిళా సర్పంచులకు సాధికారతతో సుపరిపాలన సాధ్యం అనే అంశంపై తిరువూరు ఎంపీడీవో సిహెచ్ రవిబాబు, నందిగామ ఏవో సబిత, తిరువూ రు మండలం వి చొటపల్లి కార్యదర్శి లావణ్య సర్పంచులకు మ హిళలు అన్ని రంగాలలో రాణించాలని సర్పంచులు నాయకత్వ లక్షణాలు కలిగి గ్రామాలలో జరిగే అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు చేసి వారి మన్ననలు పొందాలని తెలిపారు, మహిళలు మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని, గ్రామాలలో జరిగే ప్రతి అభివృద్ధి అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పలు అంశాలపై శిక్షణా తరగతుల్లో తెలిపారు.

# సుపరిపాలనలో - తొలి అడుగు భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం





**నందిగామ, జులై 1, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో కార్యాలయంలో బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సుపరిపాలనలో - తొలి అడుగు"కార్యక్రమము పై రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం అవగాహన సదస్సు కార్యక్రమములో విజయవాడ పార్లమెంట్ క్యూబ్ ఇంచార్జి షేక్ ఖాజా, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణ్యం బోస్, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకటసత్యనారాయణ బాబు, నందిగామ మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైంది. దేశ్లపాటు కేంద్ర ప్రభు త్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు కూటమి ప్రభుత్వంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలియజేస్తూ రేపటి నుంచి పై రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం చేపట్టనున్న సుపరిపాలనలో - తొలి అడుగు" కార్యక్రమము కంచికచర్ల నుంచి ప్రారంభం కానున్నదని తెలియజేస్తూ ఈ ఏడాది కాలంలో కుట్మని ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని సంక్షేమం ప్రజలకు తెలియజేయాలని ఇందులో భాగంగా క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు స్థానిక కూటమి నేతలతో కలిసి సమన్వయంతో పనిచేసుకుంటూ పోవాలని తెలియజేసారు. కార్యక్రమములో మండల పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## దునియా కో రంగ్ దో' పేరుతో బిర్లా ఓపస్ పెయింట్స్ నూతన ప్రచారం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన గ్రాసిమ్ ఇం డస్ట్రీస్ ఆధ్వర్యంలోని బిర్లా ఓపస్ పెయింట్స్, 'దునియా కో రంగ్ దో' అనే వారి కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. భారతదేశపు కాలాతీత స్మారక చిహ్నాలకు ప్రాణం పోసే ఈ హృదయపూర్వక జాతీయ చొరవ ఐకానిక్ గేట్‌వే ఆఫ్ ఇండియాతో ప్రారంభమవుతుంది. ఇది రంగుల శక్తి దేశవ్యాప్తంగా గర్వం, అందం, పరివర్తనను ఎలా తిరిగి రేకెత్తించగలదో వెల్ల డిస్తుంది. ఓపస్ బాయ్ ను పరిచయం చేసిన ప్రీమియర్ ప్రచారం విజ యంపై ఆధారపడి, కొత్త ప్రచారం సెలెబ్రేటింగ్ కలర్స్ ఆఫ్ ఇండియా, 'దునియాకో రంగ్ దో' కథనం యొక్క పరిణామం. ఇది దృష్టిని మరింత ముందుకు తీసుకెళ్తూ, ఖాళీలను మాత్రమే కాకుండా దృక్కోణాలను కూడా మార్చే రంగు శక్తిని హైలైట్ చేస్తుంది. ఐకానిక్ స్మారక చిహ్నాలను తిరిగి ఊహిస్తూ, ఈ ప్రచారం అందం అద్భుతాలకూ, కథనాలకూ మార్గం ఎలా చూపిస్తుందో వివరిస్తుంది.

## నిరుపేదలకు నిజమైన భరోసా ఎన్టీఆర్ భరోసా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు నిజమైన భరోసా కల్పిస్తున్నది ఎన్టీఆర్ భరోసా పింఛన్ లేనని శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నా రు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా కూటమి ప్రభుత్వంలో పేదలకు నిజమైన భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా లబ్ది పొందుతున్న వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వాళ్ళ ఇళ్ళకు వెళ్లి పింఛన్లు అందచేశారు. దాసినేని పద్మకు రూ.15వేలు, తోట వేణుగోపాలరావుకు రూ.15వేలు, భూపతి సత్యనారాయణకు రూ.15వేలు, నారేపాలెం రాజుకు రూ.15వేలు, అవనిగడ్డ లక్ష్మీదేవికి రూ.15వేలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా 42,253 మందికి ప్రతి నెలా రూ.18 కోట్ల 42 లక్షల 25 వేలు లబ్ది చేకూర్తుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, కూటమి నాయకులు మత్తి శ్రీనివాసరావు, ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), మొగల్ మురాద్ బేగ్, మైలా హరిబాబు, సత్యనారాయణ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అన్నపరెడ్డి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ సీనియర్ కాంగ్రెస్ వాది అవని గడ్డలు పదవులను అలం కరించిన అన్నపు రెడ్డి సత్యనారా యణ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నపరెడ్డి ఇంటికి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డలో పూర్వ సమితి అధ్యక్షులుగా, దివి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, అవనిగడ్డ సర్పంచ్‌గా అన్నపరెడ్డి సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు. అన్నపరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మండలి, కుమారుడు వెంకట్రామ్‌తో కలి సి వచ్చి పట్టు వస్త్రాలు, పండ్లు బహుకరించి, పాదాభివందనం చేసి ఆశీ స్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా అన్న పరెడ్డి సత్యనారాయణ కుమా రుడు అన్నపరెడ్డి హిమగిరి ప్రసాద్, కుమార్తె రాఘవమ్మ కుటుంబ సభ్యుల తో కలిసి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, వెంకట్రామ్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు యలవర్తి నాగ మునేశ్వరరావు (చిన్నా), అవనిగడ్డ ప్రకాశం, షేక్ మొగల్ మురాద్ బేగ్, గరికపాటి శ్రీనివాసరావు, అన్నపరెడ్డి నాగేశ్వరరావు, అన్నపరెడ్డి ఏసు తదితరులు పాల్గొని సత్యనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## సమ్మెని విరమించి పనిలో చేరండి

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సమ్మెని విరమించి పనిలో చేరమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాలులో సమ్మెలో ఉన్న కార్మికుల సంఘ నాయకులు, కార్మికులు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ని నియమించారని, ఆ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కి ప్రస్తుతం ఉన్న కార్మికుల సమస్యలను తెలియపరుస్తారని, వారు ఈ సమస్యకు కచ్చితంగా ఒక పరిష్కార మార్గాన్ని తెస్తారని, వర్కర్లు అందరూ సమ్మెని విరమించి తిరిగి పనుల్లోకి చేరాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి. సత్యకుమారి, సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎం జి.రోడ్ లో ఉన్న ముగ్ధ షో రూమ్, సెయింట్ జాన్ స్కూల్ భవనం ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సేవలో ఎన్‌టీఆర్ జిల్లా అగ్రగామి



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 1, మేజర్ న్యూస్ :** ప్రజా సేవలో ఎన్‌టీఆర్ జిల్లా ఎప్పుడూ ముందుంటుందని.. ప్రభుత్వ వినూత్న విధానాల బాటలోనే జిల్లా పయని స్తోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎ.కొండూరులో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనుల పూర్తికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ అమలవుతోందని.. ఇందులో భాగంగా కిడ్నీ బాధిత తండాలకు కృష్ణా జలాలు ఇచ్చే ప్రాజెక్టును ప్రాధాన్యతగా చేపట్టామని.. సమన్వయం పరంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, మరో నెలన్నర రోజుల్లో పనులు పూర్తయి, తాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన పైపులైను పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఎ.కొండూరు, తిరువూరు నియోజకవర్గ ప్రాంతాలకు స్వచ్ఛమైన జలాలు అందించనున్నట్లు తెలిపారు. మిగిలిన ప్రాంతాలను వాటర్ గ్రిడ్‌లో కవర్ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా క్వాంటమ్ వ్యాలీ వస్తోందని.. విప్లవాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ అమలవుతోందని వివరించారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని ఏవైనా సమస్యలు ఉంటే వెనువెంటనే పరిష్కరించి.. ప్రజాప్రతినిధుల సహకారం, భాగస్వామ్యంతో అత్యంత పారదర్శకంగా పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. అధికార యంత్రాంగం, గౌరవ ప్రజాప్రతినిధుల చొరవకు ప్రజలు కూడా తోడై జిల్లాను అన్ని విధాలా నెం.1గా నిలిపేందుకు సమష్టి కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.



# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ క్రింద గుర్తించిన గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించండి





### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు

### రాబోయే సంవత్సరం 10వ తరగతి మంచి ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచన

**పెడన, మేజర్ న్యూస్ :** జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ గుర్తించిన గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకుమంగళవారం ఉదయం గూడూరు మండలం లేళ్ల గరువు గ్రామాన్ని, పెడన మండల నందమూరి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సందర్శించారు. అనంతరం గ్రామంలోని మౌలిక సదుపాయాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నీరు పారిశుధ్యం, ఎస్ డబ్ల్యూ పిసి తదితర వివిధ రకాల రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ లేళ్ళ గరువు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రార్థన మందిరాలు, ప్రభుత్వ పాఠశాలలలో మంచినీరు ఉందా లేదా, మరుగుదొడ్లు ఉన్నాయా లేదా, కులాయి నీరు వస్తుందా లేదా, చేతులు కడుక్కోవడానికి అందుబాటులో నీటి వసతి ఉందా లేదా తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రార్థన మందిరాల వద్ద ఉపాధి హామీ నిధులతో ఇంకుడు గుంతలు, కాంపోస్ట్ గుంతలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు సాయి చైతన్యకు సూచించారు. ప్రతి ప్రార్థన మందిరం వద్ద తడి చెత్త పొడి చెత్త బుట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ గ్రామంలో చెత్తచెదారాలను ఇంటింటి నుండి వాహనాల ద్వారా ఎప్పుడెప్పుడు సేకరిస్తున్నారు వివరాలు పంచాయితీ కార్యదర్శి అజయ్ కుమారును కోరగా రెండు రోజులకు ఒకసారి సేకరిస్తున్నామనీ సమాధానం చెప్పారు. వెంటనే అందుకు సంబంధించిన లాగ్ బుక్ రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన చెక్ లిస్ట్ ప్రకారం అన్ని మౌలిక సదుపాయాలు గ్రామంలో ఏర్పాటు చేసేందుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ విషయం చాలా ముఖ్యమైన విషయంగా ఇదివరకే సూచించినప్పటికీ నిదానంగా పనులు జరుగుతుండడం సరైనది కాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కే వీరాస్వామి తనకు ప్రమాదం జరిగి కాలు దెబ్బతిన్నదని 40 శాతం సదరం సర్టిఫికెట్ ఇచ్చారని పింఛను మంజూరు చేయాలని కోరగా ప్రస్తుతం పింఛను మంజూరు చేయాలంటే కొంతకాలం ఆగాలని జిల్లా కలెక్టర్ అతనికి సూచించారు. అలాగే గడ్డిగోపు మంగతాయారమ్మ అన భర్త చనిపోయారని తనకు పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరగా ప్రభుత్వం ప్రకటించినప్పుడు పింఛను కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. కప్పలదొడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యన్న భోజన సహపంతులు కూర్చుని భోజనం చేశారు. ప్రతిరోజు రాగిజావ చిక్కి మధ్యాహ్న భోజనం పథకం పై ఆరా తీశారు.

అంతేగాక రాబోయే సంవత్స రం పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులను ఏ గ్రామాల నుండి వస్తున్నా రు. ఎలా వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. దీంతో కొంతమంది విద్యా ర్థులు పక్క గ్రామాల నుండి సైకిల్ పై వస్తున్నామని సమాధానం చెప్పారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. అనంతరం పెడన మండల పరిధిలోగల నందమూరి గ్రామ సచివాలయం సందర్శించి స్వచ్ఛసర్వేక్షణ గ్రామీణంలో వసతులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రార్థన మందిరాల వద్ద, అంగన్వాడి కేంద్రాల వద్ద పాఠశాలల వద్ద ఎక్కడ గుంతలు మరుగుదొడ్లు కంపోస్టు తదితర విషయాలపై మౌలిక వసతులు మెరుగుపరచాలని సచివాలయ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ రాజ్యలక్ష్మి ఎంపీడీవో కె.వి రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజ్, డిఎల్డిఓ పద్మావతి, డి ఎల్ పి ఓ రజావుల్లా సర్పంచ్ మానస, పెడన ఇంచార్జి తాసిల్దార్ కే అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్, ఉపాధ్యాయురాలు తేజ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, డ్వాక్రా వివోఏ వెంకటలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ ఉషశ్రీ పలువురు అంగన్వాడి కార్యకర్తలు డ్వాక్రా మహిళలు స్థానికులు పాల్గొన్నారు.



## విజయవాడ బ్రాండ్ ఇమేజ్ పోటీల టైటిల్ ఎంపిక కమిటీ సమావేశం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల కు ప్రజల నుంచి వచ్చిన స్పందనల ద్వారా టైటిల్ ను ఎంపిక చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా. చైర్మన్గా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్ ఎం, ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్, ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్‌ను సభ్యులుగా, డిస్టిక్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సభ్యుడు, కన్వర్గా నియమించగా, అందులో భాగంగా విజయవాడ నగర పాలకు సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులందరూ వచ్చిన 229 పోటీ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ఒక్కరూ టాప్ 10 ఎంపిక చేయాలని, వచ్చిన దరఖాస్తులే కాకుండా వినూత్నంగా ఉన్న ఆలోచనలకు కూడా స్వాగతించాలని కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరూ విజయవాడ ఖ్యాతిని పెంచే బ్రాండ్ ఇమేజ్ టైటిల్ను వినూత్నమైన పద్ధతిలో ఆధ్యాత్మికం, పర్యాటకం, నదులను దృష్టిలో పెట్టుకొని మరో టాప్ 10 తో నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా వారు ఎంపిక చేసేటప్పుడు, బ్రాండ్ ఇమేజ్ లలో ప్రస్తుతం ఇతర ప్రదేశాలకు ఆ పేరు లేకుండా చూసుకోవాలని సూచించారు. తదుపరి సమావేశానికి ప్రతి ఒక్కరూ వచ్చిన టాప్ 10, సూచించిన టాప్ 10 లో 5 సెలెక్ట్ చేసి, కలెక్టర్‌కి నివేదికను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ ఏ. శ్రీ శిల్ప, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ నటరాజన్ షణ్ముగం, ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి, ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ భాస్కరరావు, డిస్టిక్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్స్ కే వి రమణ రావు, మోహన్ పాల్గొన్నారు.



## బీజేపీ నూతన అధ్యక్షులు మాధవ్‌కు శుభాకాంక్షలు

**పామర్రు జులై 1 మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన పివిఎన్ మాధవ్ కు పామర్రు మండల బిజెపి అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులైన మాధవ్ గతంలో శాసనమండలి సభ్యునిగా, శాసన మండలిలో బిజెపి పక్ష నేతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా శివ కృష్ణ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి అనుబంధ విభాగాలలో పలు పదవులను నిర్వహించిన సీనియర్ నాయకులు మాధవ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులు కావడంతో పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు అవకాశం ఏర్పడిందనిఆయన పేర్కొన్నారు.

# ప్రతి రుణంపైనా పర్యవేక్షణ తప్పనిసరి..





## రుణాలను జీవనోపాధి కార్యక్రమాలకు ఉపయోగించాలి
## సంపద సృష్టి కోసం సద్వినియోగం చేసుకోవాలి
## ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి
## ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 1, మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి తదితరాల ద్వారా పొందిన రుణాలను తప్పనిసరిగా జీవనోపాధి కార్యకలాపాలకు, సంపద సృష్టికి సద్వినియోగం చేసుకొని, ఆర్థిక వృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన వార్షిక రుణ-జీవనోపాధి ప్రణాళిక నుంచి సూక్ష్మ రుణ ప్రణాళిక - జీవనోపాధులుపై సమావేశం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలు పొందే రుణాలపై పర్యవేక్షణ చేసి.. ఆ రుణాలను కుటుంబాల ఆర్థిక సాధికారతకు ఉపయోగపడేలా చేయిపట్టి నడిపించాలని అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. రుణాలను ప్రణాళికాయుతంగా సద్వినియోగం చేసుకుంటూ సంపద సృష్టికి బాటలు వేసుకోవాలన్నారు. జిల్లాలో 16 మండల సమాఖ్యలు, 767 గ్రామ సమాఖ్యలు, 24,880 స్వయం సహాయక సంఘాలు, 2,47,611 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. 2024-25లో 1,93,691 మంది ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ. 1,147.59 కోట్లు మేర రుణ మద్దతు లభించిందన్నారు. 2025-26కు సంబంధించి స్వయం సహాయక సంఘాల సభ్యుల వ్యక్తిగత జీవనోపాధి అవసరాలు ఆధారంగా దాదాపు రూ. 1,266 కోట్ల వార్షిక రుణ-జీవనోపాధి కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు వివరించారు. కుటుంబ స్థాయి సర్వే ఆధారంగా ఈ వార్షిక రుణ ప్రణాళికకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. రుణంగా తీసుకున్న ప్రతి పైసాను సద్వినియోగం చేసుకునేలా స్వయం సహాయక సంఘాల సభ్యులకు మార్గనిర్దేశనం చేయాలని, అప్పుడే రుణ మద్దతు లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో ముందుకెళ్తోందని, స్వయం సహాయక సంఘాల మహిళలు వివిధ రకాల రుణాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, ఇందుకు డీఆర్డీఏ అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎంసీపీ) నేరుగా ఆన్‌లైన్లో ఏపీఎం నుంచి బ్యాంకు మేనేజర్‌కు వెళ్తుందని వివరించారు.

**సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం:** ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లక్ష్యాలను చేరుకునేందుకు వీలుగా జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎల్‌డీఎం కె.ప్రియాంక వివరించారు. బ్యాంకింగ్ సేవలను చాలా సరళంగా పొందడంతో పాటు కుటుంబాల ఆర్థిక వృద్ధికి అందుబాటులో ఉన్న వివిధ బ్యాంకు లింకేజీ సేవలపైనా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, యూఎల్‌బీల్లో కనీసం ఒక శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పీఎంజేడీవై, పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, ఏపీవైలపై అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.


# అమ్మ జన్మనిస్తే, పునః జన్మనిచ్చేది డాక్టర్స్



**గన్నవరం, జూలై 1, మేజర్ న్యూస్ :** వరల్డ్ డాక్టర్స్ డే సందర్భంగా గన్నవరం తాలూకా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు డి సీతారామయ్య డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సృజన ను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా గన్నవరం తాలూకా అధ్యక్షులు సీతారామయ్య మాట్లాడుతూ... అమ్మ జన్మనిస్తే మరొక జన్మనిచ్చేది డాక్టర్స్ అని కొనియాడారు. అలాగే మనిషి పుట్టిన వెంటనే డాక్టర్ను చూస్తారు అని, అలాగే అవసాన దశలో డాక్టర్ని చూస్తూ ప్రాణం వదులుతారని, డాక్టర్ వృత్తి చాలా గౌరవప్రదమైనదని, ఎందరికో ప్రాణదానం చేయగల సత్తా ఒక డాక్టర్ కే ఉన్నదని ఎంతో కష్టపడితే కానీ డాక్టర్ వృత్తిలో రాణించలేరని డాక్టర్ల నుగా చేసిన తల్లిదండ్రులకు నమస్కారాలు చెప్పారు. బ్రతికి ఉన్నంతకాలం డాక్టర్ గానే కొనసాగుతారని ఈ అవకాశం ఏ వృత్తి వారికి దక్కదని భగవంతునిచ్చిన గొప్ప వరం డాక్టరేట్ అని కొనియాడారు. వరల్డ్ డాక్టర్స్ డే సందర్భంగా గన్నవరం తాలూకా పరిధిలోని డాక్టర్స్ అందరికీ కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుమారి, హెచ్.వీ రాజ్యం, ఎం ఎల్ హెచ్పి మాధవి లత, ఆశాలు రమణ, చంద్రిక, భవాని తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# డీఈఈ సత్యనారాయణకు ఘన సన్మానం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో పరిపూర్ణత సాధించి, శాఖపై పట్టు, నైపుణ్యం కలిగిన అధికారి సత్యనారాయణ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక రెవిన్యూ హాలులో అవనిగడ్డ సబ్ డివిజన్ ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ డీఈఈ పీ.సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సత్యనారాయణ విధి నిర్వహణలో పరిపూర్ణత సాధించిన ఇంజినీర్ అని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్య ఉందంటే తక్షణమే వెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేసే వారన్నారు. తమ సిబ్బందికి గురువుగా ఉత్తమ జ్ఞానం, శిక్షణ ఇచ్చి ఉత్తమ పని తీరు అలవర్చే వారని ప్రశంసించారు.

గుల్లలమోదలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి డీ.ఆర్.డీ.ఏ సహకారంతో కోటి రూపాయలతో నిర్మించే ప్రాజెక్టుకు కీలక అంచనాలు తయారు చేసి గుల్లలమోదకు మేలు చేసే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములయ్యారన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. యువనాయకులు మండలి వెంకట్రామ్, కాంట్రాక్టర్ తోట కృష్ణాంజనేయులుతో పాటు నియోజకవర్గంలోని పలువురు కాంట్రాక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, కూటమి నేతలు సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణిలో గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు పంచాయితీలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఇంటి ఇంటికి పెన్షన్ పంపిణి కార్యక్రమం కానూరు గ్రామంలో ఉదయం 6.30 గంటల నుంచి ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా కానూరు గ్రామంనకు 439 పెన్షన్లకు గాను 20.13 లక్షలు కానూరు గ్రామంనకు విడుదల చేయడం జరిగింది. తెల్లవారుజామునే పెన్షన్స్ ఇవ్వడంతో కానూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సిఎంకి కృతజ్ఞతలు తెలియచేసారు. సదరు ప్రోగ్రాంకి పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్,చెక్క ఏడుకొండలు,బొమ్మిడి పెద ఏడుకొండలు, పీత రాము,బొలిశెట్టి నాని,వంక కాశీ,జొన్నల నాగమల్లేశ్వరి రావు, సిద్దిరెడ్డి పాండురంగారావు,జొన్నల రామాంజనేయులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



**నందిగామ, జులై 1, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో మంగళవారం నాడు పెన్షన్ల పండుగ సందర్భంగా అధికారులతో కలసి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కుటుంబాలకు వాసవి వృద్ధాప్య పెన్షన్ పంపిణీ



**నందిగామ, జులై 1, మేజర్ న్యూస్:** పట్టణంలో మంగళవారం వాసవీ వృధ్యాప్య పెన్షన్స్" పంపిణీ కార్యక్రమంఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో కుటుంబానికి 500 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 5000 పంపిణీ చేశారు. వితరణ దాత సిఎంఆర్ ఆనియన్ అధినేత చిలకల మల్లికార్జునరావు గని స్మరించుకుంటూ వారి ధర్మపత్ని ధనలక్ష్మీ ఆశీస్సులతో వారి పెద్ద కుమారుడు కోడలు చిలకల ప్రకాష్ ధర్మపత్ని చంద్రకళ చిన్న కుమారుడు - కోడలు చిలకల వేణుగోపాల్ ధర్మపత్ని ఉమామహేశ్వరి, మనుమరాళ్ళు-మనుమల సౌజన్యంతో వారి చిన్న కుమారుడు చిలకల వేణు, ధనుష్,జశ్విక చేతులమీదుగా పంపిణీ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని 32 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 32మంది లబ్ధిదారులకు రూ.12,23,641లు సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం పేదలు సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తున్న సీఎం చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు.



## శ్యాం కిషోర్ నాయుడును పరామర్శించిన ఎమ్మెల్యే

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాం కిషోర్ నాయుడును మంగళవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కుమారుడు వెంకట్రామ్‌లు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు మత్తి శ్రీనివాసరావు, యాసం చిట్టిబాబు తదితరులున్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన



**నందిగామ, జులై 1, మేజర్ న్యూస్:** మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన జర్నలిస్టులుబి ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమంజసం కాదని అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా చూసుకోవాలని దాడులకు పాల్పడిన టిఆర్ఎస్ పార్టీ వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు నాయకులు తెలియజేశారు.నిరసన అనంతరం ఆర్డిఓ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సంఘం నాయకులు శాఖమూరి మల్లికార్జునరావు,ఆకుల నారాయణ నందిగామ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన రిపోర్టర్స్ పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి స్కూల్‌లో ఘనంగా జాతీయ డాక్టర్స్ డే వేడుకలు



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** స్థానిక కొమ్మారెడ్డి పాఠశాలలో బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ 143 వ జయంతి పురస్కరించుకొని మంగళవారం జాతీయ డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం 1, 2 వ తరగతుల విద్యార్థులు డాక్టర్స్ వేషధారణలో అందరిని అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జీవితం గురించి, వైద్య వృత్తి గొప్పతనం గురించి, వైద్యులు ఈ సమాజానికి చేసే సేవను వివరించారు. వైద్యోనారాయణోహరి అని మన ప్రాచీన గ్రంథాలలో చెప్పబడిందని, డాక్టర్స్ ఈ సమాజంలో దైవసమానులుగా చూడబడుతున్నారని అని తెలియచేశారు. ఈకార్యక్రమం ప్రీ- ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరిణి, స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం



**కంచికచర్ల జులై 1 మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కంటికి చర్లలో మంగళవారం రోడ్డు పనులు ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు ప్రారంభించారు. ఎన్టీఆర్ గృహాలకు సంబంధించిన రోడ్ల పరిస్థితి బాగోలేదని ఇటీవల స్థానికులు నాయకుల దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్థానిక నాయకులు ఆ యొక్క రోడ్లను మరమ్మతులు కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు ఇది ప్రజల ప్రభుత్వం అని సమస్య ఉందని తెలియజేసిన వెంటనే నాయకులు రోడ్ మరమ్మతులు చేయటం అభినందనీయమని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంచికచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు,మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ వేల్పుల శ్రీనివాస్,క్లస్టర్ ఇంచార్జ్ తాడపనేని లక్ష్మణరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు రొంపిచర్ల శ్యామ్ వార్డు సభ్యులు గుత్తా ఓంకార్, బూత్ కన్వీనర్ నంబూరు దుర్గారావు, జంపాని రాజేంద్రప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

# పమిడిముక్కల మండల టిడిపి అధ్యక్షునిగా 'రాజుల పాటి' తిరిగి ఎన్నిక



**పమిడిముక్కల జులై 1 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పమిడిముక్కల మండలం కమిటీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాజులపాటి శ్రీనివాసరావు, కొల్లూరి బాబుజి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన పమిడిముక్కల లోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలో ఈ మేరకు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటికే మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న రాజులపాటి శ్రీనివాసరావు తిరిగి రెండవసారి అధ్యక్షునిగా ఎన్నిక య్యారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షకార్యదర్శులు, బూత్ ఇన్చార్జులు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు కోట వీరబాబు పర్యవేక్షణలో సంస్థాగత ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులుగా విచ్చేసిన శాయన పుష్పావతి, ప్రేమ చందు కరుణాకర్, మండల పరిశీలకులు తుమ్మల రామ్ కుమార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు ఈ పరిశీలకుల సమక్షంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పామర్ నియోజకవర్గ పరిశీలకులు కోట వీరబాబు మాట్లాడుతూ రానున్న కాలంలో పార్టీని మరింత పటిష్టపరచడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంస్థలు కావాలని సంసిద్ధత కావాలని సూచించారు నూతన నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు మండల పరిధిలో నాయకులు కార్యకర్తలు అభిమానులను సమన్వయపరచుకుంటూ ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ నాదెండ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావ్ పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు ఘంటా సురేష్ మైనే నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో 50 మందికి ప్రోస్థోడాంటిక్స్ సేవలు

### భాగ్య విధాత ఛారిటబుల్ ట్రస్టు, గుంటూరు సిబార్ డెంటల్ కాలేజ్ సంయుక్తంగా

### గుడ్లవల్లేరు మండలం సింగలూరులో పూర్తి పళ్ళ సెట్టు అమర్చే దంత వైద్య శిబిరం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జులై 01 :** ఆదర్శం, అభివృద్ధితో జన్మభూమి సింగలూరుకు రాష్ట్రంలో ఎనలేని ఖ్యాతిని తెచ్చిన భాగ్య విధాత ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బందారు శ్యామ్ కుమార్ మనసున్న మంచి మనిషని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ పేర్కొన్నారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా భాగ్య విధాత ఛారిటబుల్ ట్రస్ట్ తో సంయుక్తంగా జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలం సింగలూరులో ఉచిత మెగా రిమూవబుల్ కంప్లీట్ డెంచర్ వైద్య శిబిరం మంగళ, బుధవారం రెండు రోజులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శిబిరం ప్రారంభోత్సవ సభలో డాక్టర్ బందారు శ్యామ్ కుమార్, బందారు సరస్వతి, ముఖ్య అతిథి డాక్టర్ కరుణ కుమార్, సిబార్ దంత వైద్య కళాశాల వైస్ డీన్ డాక్టర్ మన్నెం ప్రకాష్, ప్రొఫెసర్ డాక్టర్ కె.కృష్ణ కిషోర్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అత్యంత ఖరీదైన కార్పొరేట్ దంత వైద్య సేవలను సింగలూరు లాంటి గ్రామంలో ఉచితంగా అందచేయడంపట్ల డాక్టర్ బందారు, సిబార్ దంత వైద్య కళాశాల సేవలను డాక్టర్ కరుణకుమార్ ప్రశంసించారు. డాక్టర్ మన్నెం ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ కుమార్ సహకారంతో సిబార్ రజతోత్సవం సందర్భంగా దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, 30 వేల నుండి 50 వేల రూపాయలు ఖర్చయ్యే ప్రోస్థోడాంటిక్స్ ను ఉచితంగా అందించడానికి 21 మంది సిబ్బందితో వచ్చామన్నారు. అనంతరం జిల్లా నలుమూలల నుండి సింగలూరు విచ్చేసిన 50 మందికి పూర్తి పళ్ళ సెట్టు అమర్చేందుకు దంత వైద్య శిబిర సేవలను సిబార్ దంత వైద్య కళాశాల ప్రొఫెసర్లు, డాక్టర్లు అందచేసారు. రోగులకు, సహాయకులకు భాగ్య విధాత ఛారిటబుల్ ట్రస్ట్ తరపున బందారు సరస్వతి, మహిళా బృందం గ్రామస్తులు భోజన సదుపాయం ఏర్పాటుచేసారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు ప్రముఖులు గద్దె సోమరాజు, చంద్రాల ప్రముఖులు కాశీవరప్రసాద్, చంద్రాల గ్రామ పంచాయతీ కార్యదర్శి చాపరాల రాజేష్, గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు), గ్రామస్తులు ఉద్దంటి శివనాగ మల్లేశ్వరరావు, కోటా పైడేశ్వరరావు, మాచర్ల రమణయ్య, బిట్రా అర్జునరావు, దోనేపూడి ప్రసాద్, తుమ్మలచర్ల లక్షణరావు, ఆకురాతి రాఘవయ్య పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతో ఉన్నతంగా ఎదిగిన "విజయసారథి"

### గుడ్లవల్లేరు ఎంపిడిఓ విజయసారథి పదవీ విరమణ అభినందనసభ

### అధికారులు, ఉద్యోగ సంఘాలనేతలు, రాజకీయ ప్రముఖుల ప్రశంసల వర్షం



**గుడ్లవల్లేరు జులై 01 మేజర్ న్యూస్ :** తన 32 ఏళ్ళ ఉద్యోగ బాధ్యతల్లో తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేసి, ఎవ్వరినీ నొప్పించక, అందరిచేత మెప్పును పొందుతూ, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులచేత మంచివాడు అనిపించుకున్న మన విజయసారధి ధన్యుడని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి విక్టర్ బాబు అన్నారు. విడిఓ నుండి ఎండిఓగా ఒదిగి ఎదిగిన గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తమ్మిశెట్టి విజయసారధి అభినందన సభ సోమవారం రాత్రి జరిగింది. ఇన్చార్జ్ ఎంపిడిఓ బాధ్యతలు చేపట్టిన ఎండి ఇమ్రాన్ అధ్యక్షతన జరిగిన అభినందనసభలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల అధికారులు, విశ్రాంత అధికారులు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంఘాల నేతలు, గుడ్లవల్లేరు మండల రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధువులు ఎంపిడిఓ టి.విజయసారధి దంపతులను నూతన వస్త్రాలు, దుశ్శాలువాలు, సన్మాన పత్రాలు, గజమాలలతో ఘనంగా సన్మానించారు. తొలుత పెదపారుపూడి ఈఓపీఆర్డీ వంగా వంశీ వ్యాఖ్యాతగా జరిగిన సభలో వక్తలు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘ కార్యదర్శి జిటివి రమణ, విడిఓల సంఘ అధ్యక్షులు శ్రీనివాసరావు, విశ్రాంత అధికారులు పి.వెంకటేశ్వరరావు, శివప్రసాద్, గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, టిడిపి ప్రముఖులు జంగం మోహనరావు, పోలవరపు వెంకట్రావు, వైఎస్సార్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సర్పంచ్ కోటప్రోలు నాగు, సర్పంచ్ శేషవాణి, జనసేన అధ్యక్షులు తోట చిన్నారి, గుడ్లవల్లేరు తహశీల్దార్ బి.లోకరాజు, ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెవెల్ నరసింహా రావు లు మితభాషి, మృధుభాషి, బాధ్యతాయుత అధికారి, ఉన్నతాధికారుల ప్రశంసుడు అంటూ విజయ సారధి విజయాలను ప్రశంసిస్తూ, అభినందించారు. అనంతరం ఎంపిడిఓ విజయసారధి స్పందిస్తూ అందరి ప్రోత్సాహంవల్లే పనిచేయగలిగానని, అభిమానంతో ప్రోత్సాహించి నన్నింతటి వాడిని చేసిన జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారుల నుండి ఆఫీస్ సబార్డినేట్ల వరకూ ప్రతి ఒక్కరికీ ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యెనిగళ్ళ నాగేశ్వర రావు, వల్లభనేని రంగబాబు, ఈడే మోహన్, జిల్లాలోని సహచర అధికారులు, మండలంలోని రాజకీయ పార్టీల ప్రముఖులు, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొని విజయసారధిని పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు.

# శంకరరావు సేవలు అభినందనీయం : డాక్టర్ రాజేశ్వరి



**మొవ్వ జులై 1 మేజర్ న్యూస్:** సిహెచ్ఓ దాసి శంకర్రావు సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి అన్నారు. సి హెచ్ ఓ శంకర్రావు ఉద్యోగ విరమణ సందర్భంగా మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శంకర్రావు దంపతులను ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 34 సంవత్సరాలు సుదీర్ఘ సర్వీసును అందించిన ఘనత శంకర్రావుకి దక్కుతుందని అన్నారు. హెల్త్ అసిస్టెంట్ గా ఉద్యోగ నియామకం ఉత్తర్వులు అందుకుని మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాయిన్ అయినా శంకర్ రావు తన సర్వీసులో సగభాగం పైగా మొవ్వ ప్రాథమిక కేంద్రంలోనే ఉద్యోగ సేవలు అందించటం ఎంతో గర్వకారణమన్నారు. అంతేకాకుండా ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అయితే ఉద్యోగంలో జాయిన్ అయ్యారో అదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగ విరమణ చేయడం శంకర్రావు అదృష్టం అన్నారు. ఏ ఉద్యోగైనా ఉద్యోగంలో జాయిన్ అయిన తర్వాత పదోన్నతుల పొంది వివిధ ప్రాంతాల్లో సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతారు. కానీ శంకర్రావు విషయంలో అలా జరగలేదు. హెల్త్ అసిస్టెంట్ గా మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగంలో చేరి అదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా ఉద్యోగ విరమణ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శంకర్రావును ఆదర్శంగా తీసుకుని సిబ్బంది ముందుకు సాగాలన్నారు. ప్రతి ఉద్యోగి ప్రజలకు మరిన్ని సేవలు అందించి మన్ననలు పొందాలని డాక్టర్ రాజేశ్వరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భగవాన్ పలువురు సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు విల్సన్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జులై 1 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ చాట్లవానిపురంలో ఇటీవల మృతి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ముళ్ళపూడి విల్సన్ పెద్దకర్మ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విల్సన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, కేదారశిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**కమ్యూనిస్టు నేతల సంతాపం**

కామ్రేడ్ విల్సన్ పెద్దకర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభ లో పలువురు కమ్యూనిస్టు నేతలు పాల్గొని తమ సంతాపాన్ని తెలిపారు. పామర్రు మండల సిపిఎం కార్యదర్శి ఒడుగు గంగాధరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ సీనియర్ నాయకుడు బి.ఆర్.తులసిరావు పాల్గొని విల్సన్ సేవలను కొనియాడారు. తన జీవితం చివరి వరకు కార్మిక, కర్షక, శ్రామికుల హక్కుల కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. నేటి యువతరం విల్సన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు నీలి పాపారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజేష్, సిపిఎం నాయకులు చాట్ల రాంబాబు, శీలం నారాయణరావు, బరిగెల భీమేశ్వరరావు, వేము పెద బాబు, విల్సన్ కుమారుడు జ్యోతిబసు, కుమార్తె జెస్సీ పాల్గొన్నారు.



### మహిళ ఇన్స్పెక్టర్‌ని అభినందించిన జిల్లా ఎస్పీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గుడివాడ సిసిఎస్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఇంజరపు రమణమ్మకి ఆమె చేస్తున్న సేవలకు గుర్తింపుగా అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు చెన్నై భారతి విద్యా భవన్ మైలాపూర్‌లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి సేవారత్న అవార్డు తో సత్కరించగా,ఈరోజు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ ని అభినందించి పోలీస్ శాఖ తరపున మరింత సేవ చేసి ఉన్నతమైన బిరుదులు పొందాలని పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని తెలిపారు.



### నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో ఘనంగా ఫాదర్స్ డే

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నారాయణ స్కూల్ లో నిర్వహించిన ఫాదర్స్ డే సందర్భముగా ప్రిన్సిపాల్ సత్యవేణి మాట్లాడుతూ. తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నామని అన్నారు. తల్లుల గౌరవార్థంగా మాతృ వందన దినోత్సవం ఉండగా బాధ్యతకు మారు పేరుగా నిలిచే నాన్నలకు కూడా ఒక రోజును కేటాయించాలని అమెరికాకు చెందిన సోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ ఆలోచించి ప్రచారం మొదలు పెట్టింది. ఆమె ఆలోచనలకు ప్రతిరూపంగా 1910లో మొదటిసారి ఫాదర్స్ డేను గుర్తించి జరుపుకున్నారు. ఆ తరువాత అలా అలా ఈ నాన్నల వందన దినోత్సవమునకు ఆదరణ పెరుగుతూ వచ్చింది అన్నారు. విద్యార్థులు తండ్రి పట్ల గౌరవ భావమును ప్రదర్శిస్తూ తమ తండ్రులకు పాదపూజ చేసిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ లియోని, వైస్ ప్రిన్సిపాల్ దివ్య వాణి, ఎ ఓ రవి కుమార్ పాల్గొన్నారు. ఈ చాంప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదరికంలో వికసించిన విద్యా కుసుమాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదరికంలో పుట్టిన ఇద్దరు అక్కచెల్లెళ్ళు తమ ప్రతిభతో ట్రిబుల్ ఐటీ లో సీట్లు సంపాదించుకుని సహాయం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరు విద్యార్థులకు మచిలీపట్నం లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్, మైత్రి ఫౌండేషన్ ఆర్థిక సహాయాలు అందజేశాయి.దేశాయ్ పేట మున్సిపల్ హైస్కూల్లో ఈ ఏడాది పదవ తరగతిలో స్కూలు ఫస్ట్ వచ్చిన సంబోజు షణ్ముఖరాణి 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించింది. షణ్ముఖ రాణి కి శ్రీకాకుళంలో ట్రిబుల్ ఐటీ లో సీటు వచ్చింది. మూడు సంవత్సరాల క్రితం షణ్ముఖరాణి అక్క ఝాన్సీ రాణి కి అత్యధిక మార్కులు రావడంతో నూజివీడు ట్రిబుల్ ఐటీ లో సీట్ వచ్చింది. తండ్రి అంగవైకల్యంతో సంపాదన లేదు. ప్రభుత్వ పెన్షన్ జీవనాధారం. తల్లి రోల్డ్ గోల్డ్ దినసరి కూలీలతో కుటుంబాన్ని నడుపుతుంది. ప్రతిభ గల విద్యార్థినులకు సహాయం అందించాలని మంగళవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరపున న్యాయవాది లంకిశెట్టి బాలాజీ విశ్వబ్రాహ్మణ వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతిభ కలిగిన అక్క చెల్లెలు చదివించడానికి దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.. మచిలీపట్నంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ సేవలు ఆదర్శప్రాయమని నోబెల్ హై స్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు న్యాయవాది మద్దాల సువర్ణ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కమ్మిల విజయకుమార్, లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకులు లంకిశెట్టి హరినాథ్ బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి



**పెదపారుపూడి జులై 1 మేజర్ న్యూస్ :** వ్యవసాయ పనులకు ఇతర ప్రాంతం నుండి వచ్చిన యువకుడు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మండలంలోని యలమర్రు గ్రామంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం వినుకొండ మండలం నుండి కొంతమంది వ్యవసాయ పనుల నిమిత్తం గ్రామానికి యలమర్రు గ్రామానికి వచ్చారు. వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో సూరి అనే యువకునికి విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. జ్యూస్ తాగు తగిలిన విద్యుత్ షాక్‌కు గురైన సూరిని హుటాహుటిన గుడివాడలోని ఆస్పత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

### దిగువ గ్రామాలకు తాగు సాగునీరు విడుదల



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు ప్రధాన పంట కాలవ రెగ్యులేటర్ నుండి దిగువ గ్రామాల పంట కాలువలకు తాగు,సాగునీరును తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు విడుదల చేశారు. స్థానిక రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. అనంతరం 13 నెంబర్ పంట కాలువ లో అడ్డంకులను తొలగించడానికి ప్రొక్లైన్ తో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు ఇజ్జినేని శివాజీ, గంజాల సుందర్రావు, ఇరిగేషన్ ఏ ఈ విజయ్ కుమార్, కోట రాంబాబు, పూత బోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, పెద్ది బాబురావు, బచ్చు వెంకటేష్,బచ్చు పూర్ణచంద్రరావు,చందు రామాంజనేయులు, పెద్ది బాబురావు, దేవనబోయన కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అమోఘం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ వైద్యులే ప్రత్యక్ష దైవాలని వైద్యులు సమాజానికి ఎంతో సేవ చేసే చేస్తారని తెలిపారు.వారు రోగుల ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని వైద్యులు తమ జ్ఞానం నైపుణ్యంతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ చికిత్స, వారికి మార్గనిర్దేశం చేస్తారన్నారు. దైవం మానవ రూపంలో వైద్యులుగా తమ రోగుల పట్ల దయ, జాలి కలిగి ఉంటా రు. వారి వ్యాధిని నయం చేసే శక్తి వారికి ఉంటుంది. అందుకే వారిని దేవుడిచ్చిన వరం అని వైద్యులని సంబోధిస్తారు సమాజంలో వెలుగులు నిం పే వ్యక్తులు వారు తమ వృత్తి ద్వారా ఎంతోమంది జీవితాలను మెరుగుపరు స్తారు. వైద్యులు తమ రోగులకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.రోగుల బాధలను చూసి చలించి ఓదార్పునిస్తారని వైద్యుని మాట ఔషధంగా పనిచేస్తుందని వారి ఓర్పు సహనం కరోనా లాంటి విపత్కార పరిస్థితులలో వారు అందించిన సేవలు వెలకట్టలేనివి అన్నారు.

### శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం చిలకలపూడి సి.డబ్ల్యు.సి గోడౌన్స్ దగ్గర వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మొదటి మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూలమాలలతో అలంకరణలు,అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ భక్త బృందంతో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు వెంట్రప్రగడ షణ్ముఖ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

